**International Biodiversity conference 2012 Eleventh Day on 11th October 2012 in Hyderabad International Convention Centre**

**హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో పదకొండవ రోజు అంతర్జాతీయ జీవవైవిధ్యం సదస్సు**

India would seek scaling up of existing level of funding from Global Environment Facility (GEF) and UK’s Overseas Development Administration (ODA), “to fulfil the Strategic Plan and Aichi” biodiversity conservation targets, a top official of the Ministry of Environment and Forests (MoEF) said here on 11th October 2012.

At side event to the ongoing XI UN Conference of Parties to the Convention on Biological Diversity here, Hem Pande, joint secretary, in MoEF pointed to the “huge gap” in the present GEF funding of four million US dollars and the actual requirement of 13 billion dollars. “If we have to align with other countries in meeting the biodiversity targets, this gap needs to be covered”.

Similarly, if the ODA funds are increased from the present growth rate of about six percent or 5.5 billion US dollars to ten per cent or about 40 billion US dollars, it would go a long way in helping the country in all biodiversity related activities, he said.

**National goals**

Mr. Pande said raising the funding level was important not only for achieving international biodiversity targets but for national goals. Resource mobilisation was an unfinished agenda item at the previous COP 10 at Nagoya in Japan and it has rightfully assumed centre stage in Hyderabad COP 11. It was not as if India was only looking at funding from international agencies, the MoEF’s budget for biodiversity related activities had gone up phenomenally. India is recognised as a mega-diverse country rich in biodiversity with just 2.4 per cent of land area of the world accounting for nearly 7 per cent of the recorded species and supporting 17 per cent of human and 18 per cent of cattle population, he said while pitching for more funds.

“Biodiversity is core to our livelihood and I do not know what will happen to 300 million people who depend on it if we ignore the sector.”

The event organised by GEF saw participation of its key officials as Gustavo

Fonseca and presentation of case studies of GEF funded projects such as "Eco-development project- Periyar Tiger Reserve" by Pramod Krishnan.

ఆర్థికాభివృద్ధి, ఆహార భద్రత ఎంత ముఖ్యమో జీవవైవిధ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ సహాయ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరీ అన్నారు. జీవవైవిధ్యాన్ని సద్వినియోగం చేసుకోవడాన్ని భారతీయులు పురాణకాలం నుంచి అనుసరిస్తున్నారని, 'బహుజన హితమే.. బహుజన సుఖం' అని వేదాలలో ఉందని, అదే ఆచారాలను ఇక్కడివారు పాటిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. 11వ అంతర్జాతీయ జీవవైవిధ్య సదస్సు (కాప్-11)లో భాగంగా ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'సస్టయినబుల్ మేనేజ్‌మెంట్ ఆఫ్ కోస్టల్ అండ్ మెరైన్ బయోడైవర్సిటీ'అనే అంశంపై గురువారం జరిగిన సైడ్ ఈవెంట్ సమావేశంలో మంత్రి ప్రసంగించారు. జీవవైవిధ్య పరిరక్షణకు దేశంలో 28రకాల చట్టాలు ఉన్నాయని, కానీ దాన్ని అమలు చేయడమనేది అనేక సవాళ్లతో కూడినది పేర్కొన్నారు. విశాల సముద్ర తీరవూపాంతం ఉన్న భారతదేశం.. అక్కడి ప్రకృతిని రక్షించుకోకపోతే పరిణామాలు ప్రమాదానికి దారితీస్తాయని హెచ్చరించారు. ప్రపంచ వ్యాప్తంగా సముద్రతీర ప్రాంతాల్లో 400 మిలియన్ల జనాభా నివశిస్తుండగా, దానిలో సుమారు 64మిలియన్ల జనాభా భారతదేశంలోని తీరవూపాంతాల్లో నివశిస్తున్నదని వివరించారు.

జీవవైవిధ్యాన్ని ఆర్థిక లాభాలను ఆర్జించే వ్యవస్థగా చూడకూడదని పురందేశ్వరీ సూచించారు. ప్రజల జీవనోపాధి, నివశించే హక్కుల్ని రక్షించుకోవడానికి బలమైన చట్టాలు లేక్కున్నా వాటికోసం ప్రజలంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 'పంటపొలాల్లో ఉండే కప్పలు పొలంలో ఉన్న నీరంత తాగవు.. అలాగే ప్రజలు కూడా ప్రకృతిలో మమేకమై జీవించాలే తప్ప ప్రకృతిని నాశనం చేసి జీవించరాదు' అని ఆమె సూచించారు. సవాళ్లను అధిగమించి జీవవైవిధ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. జీవవైవిధ్య భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ అంతర్జాతీయ జీవవైవిధ్య సదస్సులో వివిధ సంస్థలు, ప్రతినిధులు ఇచ్చే సూచనలను

కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని పురందేశ్వరీ చెప్పారు. సదస్సులో రూపొందించిన పాలసీలను, నిర్ణయాలను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు.

**జీవవైవిధ్యమే లక్ష్యం: ఫరూఖ్**

జీవవైవిధ్య పరిరక్షణ పట్ల ప్రజలకు అవగహన కల్పించడమే 11వ అంతర్జాతీయ జీవవైవిధ్య సదస్సు ప్రధాన లక్ష్యమని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ ముఖ్యకార్యదర్శి ఫరూఖ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఇంత పెద్ద సదస్సు జరగడం పట్ల నగర ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని గురువారం ఆయన హైటెక్స్‌లో చెప్పారు. గ్రామీణులకు జీవవైవిధ్యం పట్ల అవగాహన కల్పించేందుకు కేంద్ర పర్యాటక శాఖ, అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జీవవైవిధ్య రైలు ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

మానవుడు తాను స్వేచ్ఛగా జీవించడానికి ప్రకృతిపై ఆధిపత్యం చెలాయిస్తున్నాడు. మానవ ప్రమేయం లేకుండా సమతుల్యతతో ఉన్న పర్యావరణాన్ని, జీవజాతులను స్వప్రయోజనాలకోసం ఉపయోగించుకుంటూ, వాటి మనుగడను దెబ్బతీస్తున్నాడు. ప్రకృతిపై ఆధిపత్యం సాధ్యం కాకపోగా, తనకు మనుగడ కష్టమైపోతుందని గ్రహించి జీవవైవిధ్యాన్ని పరిరక్షించించే దిశగా పరుగులు పెడుతున్నాడు. జీవజాలాన్ని కాపాడండి అంటూ నినదిస్తున్నాడు. అయితే అభివృద్ధి చెందిన దేశాలు పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేస్తూ తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తుంటే, అభివృద్ధి చెందుతున్న దేశాలు అటు మనుగడకోసం, ఇటు ఆధునికత కోసం వెంపర్లాడుతూ సతమతమవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని, భవిష్యత్ కష్టాలను ముందుగా అంచనా వేసిన శాస్త్రవేత్తలు, నిపుణులు, పర్యావరణ వేత్తలు చేసిన కృషి ఫలితంగా జీవ వైవిధ్య పరిరక్షణపై ప్రపంచదేశాలను ఒకతాటిపైకి తీసుకువచ్చి జీవాలను కాపాడండి అంటూ ఎలుగెత్తి చాటుతున్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ స్థాయిలో ప్రభుత్వాలను, విధాన నిర్ణేతలను, వ్యాపార, పరిశ్రమల అధినేతలను, ఔత్సాహిక పౌరులను భాగస్వామ్యం

చేస్తూ 1961లో ఏర్పడిన వరల్డ్‌వైడ్ ఫండ్ సంస్థ మహత్తర కార్యక్రమాన్ని చేపట్టింది. జీవ వైవిధ్య పరిరక్షణ కోసం నిధుల వేట ప్రారంభించింది. అయితే అభివృద్ధి చెందిన దేశాలు ముందుకు రాకపోవడం విచారకరమని, ఇందుకు సంబంధించిన మరింత చర్చ జరిగేలా చూస్తామని జీవవైవిధ్య విధాన సమన్వయకరÊ రాల్ఫ్ హగన్ అంటున్నారు. మానవ మనుగడకోసం జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.